భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

29, నవంబర్ 2025, శనివారం | భారత్ సమాచార్

# చేగుంట తపస్ ఏకగ్రీవ ఎన్నిక




**భారత్ సమాచార్, మెదక్ జిల్లా**: చేగుంట మండల తపస్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని తపస్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ ప్రకటించారు. ఎన్నికైన నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తామని, సంఘ విస్తరణకు పాటుపడతామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న తపస్ సంఘ సభ్యులందరికీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, పట్లూరి యాదగిరి, దేశపతి కృష్ణమూర్తి సహా పలువురు సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar 